ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20-10-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్ సందర్భంలో చూపిన అసాధారణ సమన్వయం పాకిస్తాన్ ను లొంగిపోయేలా చేసిందని, దేశాన్ని తీవ్రవాద రహితంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. దేశ వ్యాప్తంగా ప్రజలు దీపావళి పండగను ఆనందోత్సహాలతో జరుపుకుంటున్నారు.

3. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లుండి నుంచి కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

4. దేశ వ్యాప్తంగా రేపటి నుంచి పోలీస్ సంస్మరణ కార్యక్రమాలు జరుగుతాయి.

**PM GOA**

త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్ సందర్భం లో చూపిన అసాధారణ సమన్వయం పాకిస్తాన్ ను లొంగిపోయేలా చేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా గోవా లోని ఐఎన్ఎస్ విక్రమ్ ను ఆయన ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి... జమ్మూ కాశ్మీర్ లోని పహెల్గామ్ లో జరిగిన ఘోర దాడికి ప్రతిస్పందనగా భారత దళాలు ఈ ఏడాది మే 7వ తేదిన ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతి ముప్పును ఒక సంస్కరణగా , ప్రతి సంస్కరణను పునరుత్తేజంగా తిరిగి దానిని ఒక విప్లవంగా మార్చగలిగిందని అన్నారు.

**S/B - PM MODI**

దేశంలో ఉగ్రవాదానికి, తీవ్రవాదానికి చోటు లేదని, మావోయిస్ట్ రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన శక్తుల ఏరివేతకు ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని ఆయన తెలిపారు. 11 ఏళ్ల క్రితం 125 జిల్లాలకు విస్తరించిన తీవ్రవాదం ఇప్పుడు 3 జిల్లాలకు పరిమితమైందని చెప్పారు. దేశంలో వందకు పైగా జిల్లాలు మావోయిస్ట్ బెడద నుంచి విముక్తమై ఆనందంగా దీపావళి వేడుకలను నిర్వహించుకుంటున్నాయని ప్రధానమంత్రి అన్నారు. గతంలో మావోయిస్టుల వల్ల కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి వెనుకబడిందని ఇప్పుడు కగార్ నేపధ్యంలో మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని ఆయన చెప్పారు.

**NSD**

**KISHAN REDDY:**

తీవ్రవాదం కారణంగా దశాబ్దాలుగా అభివృద్ధికి దూరమైన అనేక జిల్లాలు ఇప్పుడు ప్రగతి దిశగా అడుగులు వేస్తున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
దేశంలో తీవ్రవాదాన్ని వచ్చే ఏడాది మార్చి 31 నాటికి, పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ కగార్" సత్ఫలితాలిస్తోందని అన్నారు. తీవ్రవాదులు ఆయుదాలు వదిలి వేయడం శుభపరిణామని, గత మూడు రోజుల్లోనే 300 మందికి పైగా ఆయుదాలు వదిలి జనజీవన స్రవంతిలో చేరారని ఆయన అన్నారు. లొంగిపోయిన వారిలో అధిక శాతం తెలుగు రాష్ట్రాలకు చెందినవారేనని ఆయన పేర్కొన్నారు. దేశం దీపావళి పండుగను జరుపుకుంటున్న ఈ సమయంలో, ఇప్పటి వరకు తీవ్రవాద ప్రాబల్య ప్రాంతాలు వెలుగు వైపు ప్రయాణిస్తున్నాయని అన్నారు.

**ప్రెస్ నోట్**

**దీపావళి**

దేశవ్యాప్తంగా ప్రజలు దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. పల్లె నుంచి పట్టణాలు , నగరాలు దాకా వీధులు , మార్కెట్లను రంగురంగుల లైట్లు, పూలతో

అలంకరించారు. హైదరాబాద్ లో వివిధ కార్యాలయాలు మార్కెట్లు, కూడళ్లను దీపావళిసందర్భంగా విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. హైదరాబాద్ , చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానోత్సవం వైభవంగా జరిగింది. సర్వభూపాలవాహనంలో వేంచేసిన శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచికామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామి శ్రీవారిని దర్శించుకొన్నారు. దేశప్రజల మధ్య సదవగాహన, సమైక్యతలతో భారత్ బలమైన దేశంగా ఆవిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు.

ఇలా ఉండగా , బాణాసంచా కాల్చేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం టపాసుల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని అగ్నిమాపక శాఖ ఐజీ విక్రమ్ సింగ్ మాన్ అన్నారు. అనుకోని పరిస్థితులు ఎదురైతే అత్యవసర సేవల కోసం టోల్ ఫ్రీ నెంబర్లు, 101, 112ను సంప్రదించాలని ఆయన సూచించారు. హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో అగ్నిమాపక దళాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన తెలిపారు.

డెస్క్....మధ్యాహ్నం బులెటిన్/**NSD, MSL and Ptcs**

**దీపావళి రౌండప్**

దీపావళి పండగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పండగను ఆనందోత్సవాలతో జరుపుకుంటున్నట్లు వార్తలు అందుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా దీపావళిని ఘనంగా జరుపుకుంటున్నారు. రెండు రోజుల పండగలో భాగంగా రేపు కేదారేశ్వర వ్రతాలు నిర్వహిస్తారు. జగిత్యాల జిల్లా, ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో, కొండగట్టు

శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పిటిసి, సిరిసిల్ల, ఆసిఫాబాద్, జగిత్యాల

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో దీపావళి పండుగ ఘనంగా జరుపుకుంటున్నారు. బాణా సంచా కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల అగ్నిమాపక దళాధి కారి వి.నరేందర్ తెలిపారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ....

**బైట్ ... వి.నరేందర్**

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

**విద్య**

రాష్ట్రంలో నగరాలు , గ్రామాలు అనే వ్యత్యాసం లేకుండా ఒకేస్థాయి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉన్నత విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి చెప్పారు. మెరుగైన విద్యను అందించేందుకు సమన్వయం , సహానుభూతి , తార్కిక ఆలోచనలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో నిన్న జరిగిన గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సంఘం హ్యాండ్ బుక్ ను ఆయన విడుదల చేశారు.

డెస్క్

**పత్తి కొనుగోలు**

రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లుండి నుంచి కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పొడవు గింజ గల పత్తిని క్వింటాలు 8 వేల 110 రూపాయల వంతున కొనుగోలు చేస్తామని తెలిపారు. రేపు జరిగే రైతునేస్తం కార్యక్రమంలో దేశంలో పప్పు దినుసుల్లో అధిక దిగుబడి అనే అంశంపై అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు.

డెస్క్

**రియాజ్ మృతి**

నిజామాబాద్ లో కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్ ఈ మధ్యాహ్నం పోలీసుల కాల్పుల్లో మరణించాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రియాజ్ గది బయట విధుల్లో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ గన్ లాక్కొని బెదిరింపులకు పాల్పడ్డాడు. అప్రమత్తమైన అక్కడి పోలీసులు కాల్పులు జరిపారని డీజీపీ శివధర్ రెడ్డి వివరించారు. అతను కాల్పులకు దిగి ఉంటే చాలా ప్రాణ నష్టం జరిగి ఉండేదని , ప్రాణరక్షణ కోసం కాల్పుల అనివార్యమయ్యాయని ఆయన చెప్పారు. నిందితుడు రియాజ్ ను నిన్న నిజామాబాద్ లో అరెస్టు చేస్తున్న సమయంలో చోటు చేసుకొన్న పెనుగులాటలో గాయపడిన రియాజ్ ను చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్చారు. ఇలా ఉండగా, కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. ప్రమోద్ పదవి విరమణ వరకు వచ్చే జీతం మొత్తాన్ని కూడా అందజేస్తామని పోలీస్ భద్రతా సంక్షేమం నంచి తలా లక్ష రూపాయలు, పోలీస్ సంక్షేమం నుంచి 8 లక్షల రూపాయల పరిహారం అందజేస్తామని ఆ కుటుంబానికి 3 వందల గజాల స్థలాన్ని కూడా ఇస్తామని పోలీస్ శాఖ పేర్కొన్నారు.

పీటీసీ, నిజామాబాద్

**పోలీస్ సంస్మరణ**

హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో రేపటి నుంచి ఈనెల 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారని, వీరిలో తెలంగాణకు చెందిన వారు ఐదుగురున్నారని చెప్పారు. కాగా, ఢిల్లీలో జరిగే ప్రధాన కార్యక్రమంలో అక్కడి జాతీయ పోలీస్ స్మారక చిహ్నం వద్ద రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పిస్తారు. ఈ సందర్భంగా

సాయుధ పోలీస్ బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కవాతు నిర్వహిస్తారు. నల్లగొండ జిల్లాలో అమరజవానుల స్మారక కార్యక్రమం సందర్భంగా పోలీసు సేవలకు సంబంధించి లఘు చిత్రాలు, ఫోటోల విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.

**NSD/పిటిసి, హైదరాబాద్, నల్లగొండ**

**కలెక్టర్ రాహుల్ రాజ్**

జిల్లాలో ఎలాంటి అగ్ని ప్రమాదలు జరగకుండా జాగ్రత్తలు తీసుకో నేందుకు జిల్లా అగ్నిమాపక దళం నిరంతరం పనిచేస్తుందని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈరోజు జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక దళ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.

పిటిసి, మెదక్

**సైబర్ మోసాలు**

వరంగల్ జిల్లాలో ఏసిబి పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ఈ సంస్థ పేరుతో వచ్చిన ఫోన్లకు స్పందించవద్దని ఏసిబి డిఎస్పీ సాంబయ్య ఈరోజు ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.

పిటిసి, వరంగల్